క్లుప్తంగా

26న ఉద్యమకారుల కార్యాచరణ ప్రకటిస్తాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థి నాయకులు

కోదాడ : కోదాడలో ఈ నెల 26న నియోజకవర్గంలోని విద్యార్థి నాయకులు, తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి వచ్చే ఎన్నికల్లో విద్యార్థి నాయకులు, ఉద్యమకారులు అనుసరించాల్సిన కార్యాచరణ ప్రకటిస్తామని ఓయూ జేఏసీ, విద్యార్థి సంఘం నాయకులు కందుల మధు తెలిపారు. శనివారం కోదాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించే వారికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గన్నా శ్యామ్, ఉపేందర్, కిట్టుయాదవ్, పోలంపల్లి బాబు, సైదులు, సునీల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి లింగగిరి ఎంపీటీసీ రాజీనామా



రాజీనామా పత్రం చూపుతున్న ఎంపీటీసీ, గ్రామశాఖ అధ్యక్షుడు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరి ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి బీఆర్‌ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు శనివారం ఆమె తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీలో ఇమడలేకనే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఆమెతో పాటు ఆ పార్టీ లింగగిరి గ్రామశాఖ అధ్యక్షుడు వల్లభనేని లక్ష్మణరావు, పలువురు వార్డు సభ్యులు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పత్రాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్‌కి పంపినట్లు ఆమె పేర్కొన్నారు.


కాంగ్రెస్‌లోకి వైస్ ఎంపీపీ, పీఏసీఎస్ వైస్ చైర్మన్

నడిగూడెం : మండలంలోని తెల్లబల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, తెల్లబల్లి సహకార సంఘం వైస్ చైర్మన్ కొల్లు వీరయ్య శనివారం రాత్రి కోదాడలో మాజీ ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా గ్రామానికి చెందిన మరో 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నేడు బతుకమ్మ పోటీలు

హుజూర్‌నగర్ : పట్టణంలో ఆదివారం మహిళలకు బతుకమ్మ పోటీలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ తెలిపారు. శనివారం బతుకమ్మ పోటీల నిర్వాహణకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణను పరిశీలించి మాట్లాడారు. బతుకమ్మ పోటీల్లో విజేతలకు బహుమతులు వరుసగా రూ.10,116 లు, రూ.8,116 లు, రూ.6,116లు, రూ.4,116లు, రూ.2,116లు, రూ.1,516లతో పాటు చీరలు, కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, నాగరాజు, హుస్సేన్‌గౌడ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


ముగిసిన క్యారమ్స్ పోటీలు



ఫైనల్ పోటీలో ఆడుతున్న క్రీడాకారులు

మఠంపల్లి : మండలంలోని నిమ్మతండాలో సూర్య ఆర్గనైజర్స్ యూత్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్యారమ్స్ పోటీలు శనివారం ముగిశాయి. సీనియర్స్ విభాగంలో నిమ్మతండాకు చెందిన నాగరాజు, గోవిందు జట్టు ప్రథమ బహుమతి గెలుపొందగా రూ.5016 నగదు షీల్డు అందజేశారు. జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతిని భీల్యానాయక్ తండాకు చెందిన హరిబాబు, జగన్ టీం గెలుపొందగా రూ.1516 నగదు, షీల్డు అందజేశారు. సీనియర్, జూనియర్ విభాగాల్లో ద్వితీయ, తృతీయ బహుమతులు కూడా అందజేసినట్లు నిర్వాహకుడు బాలకృష్ణనాయక్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శాంతి, సునీతా లాలూనాయక్, రవీందర్, బాబునాయక్, పోనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం



రమేష్‌ను పరామర్శిస్తున్న కిషోర్‌రెడ్డి

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన మాతంగి రమేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. శనివారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల నాయకుడు ఆదూరి స్రవంతికిషోర్ రెడ్డి రమేష్‌ను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు ఏనుమల్ల రాములు, నందిపాటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో రూ.4వేల కోట్ల అభివృద్ధి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



గరిడేపల్లి : పార్టీ ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

గరిడేపల్లి : హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని నాలుగేళ్లలో రూ.4వేల కోట్లతో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం గరిడేపల్లిలో బీఆర్‌ఎస్ మండల ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు, ఇన్‌చార్జ్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను గెలిచినప్పటి నుంచి ప్రతి క్షణం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమే కష్టపడ్డానన్నారు. ఈనెల 31న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ ఎన్నికల మండల ఇన్‌చార్జ్ తాళ్లూరి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణానాయక్, ఎంపీపీ సుజాతాశ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ ప్రమీలావెంకటరమణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సారథి, వీరయ్యగౌడ్, అంజి, దస్తగిరి, పీఏసీఎస్ చైర్మన్ శంభిరెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కృషిచేయాలి

మఠంపల్లి : నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ మండల స్థాయి బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నలభై రోజులు కష్టపడి బీఆర్‌ఎస్‌ను గెలిపించండి.. రానున్న ఐదు సంవత్సరాలు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో శరవేగంగా ముందుకు తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు గుండా బ్రహ్మారెడ్డి, కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, కృష్ణంరాజు, లక్ష్మీనరసింహరాజు, నాగయ్యయాదవ్, లక్ష్మయ్య, వెంకటరమణ, హఫీజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోరే వారే బీఆర్‌ఎస్‌లోకి..



హుజూర్‌నగర్ : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : నియోజకవర్గ అభివృద్ధి కోరేవారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం నక్కగూడెంకు చెందిన పలువురు శుక్రవారం రాత్రి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చిన్నేశ్వరరావు, నాగరాజు, శ్రీను, రామాంజనేయులు, సైదా, బాజీ, తిరుమలరావు, పవన్, గోవర్ధన్, జాను, నరసింహ, తదితరులు ఉన్నారు.

మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడ : ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : తనను మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణ పరిధిలోని బండపాలెంలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బండపాలెంలో కబరస్తాన్ నిర్మాణంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం తన హయాంలోనే చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో నలుగురుని వెంటేసుకొని వచ్చే నాయకుల మాటలను నమ్మవద్దన్నారు. నియోజవకర్గ బిడ్డగా ప్రాణం ఉన్నంతవరకు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ మహిళా విభాగం పట్టణ నాయకురాలు షేక్.సైదాబీ, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అధిక మెజార్టీ సాధించేందుకు కృషిచేయాలి

కోదాడ : కోదాడ పట్టణ అభివృద్ధికి చేసిన సేవలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అధిక మెజార్టీ సాధించడానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కోరారు. శనివారం కోదాడలో జరిగిన బీఆర్‌ఎస్ కోదాడ పట్టణ ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపర్చడంతో పాటు ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. సమావేశంలో సత్యబాబు, నయీం, వెంపటి మధు, మెదర లలిత, శ్రావణ్, గంధం పాండు, రహీం తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

- కాంగ్రెస్ కోదాడ అభ్యర్థి పద్మావతిరెడ్డి



కోదారూరల్ : కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ : కోదాడలో అరాచక పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి కోరారు. శనివారం పట్టణ పరిధిలోని 28వ వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు పిడతల శ్రీను తన అనుచరులతో కలిసి ఆమె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపునిస్తామన్నారు. కార్యక్రమంలో వంగవేటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కందుల కోటేశ్వరరావు, కాంపాటి శ్రీను, వంటిపులి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

కోదాడరూరల్ : వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుడిబండ సర్పంచ్‌తో పాటు బీఆర్‌ఎస్, టీడీపీకి చెందిన వంద కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సైనికుల్లా పనిచేద్దామని ప్రతిజ్ఞ చేశారు. పార్టీలో చేరిన వారిలో సర్పంచ్ లంకెల అలివేలు మంగమ్మ, కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, కుక్కడపు నాగరాజుగౌడ్, ఇర్ల నరోత్తమరెడ్డి, తూమాటి నాగిరెడ్డి, రఫీ, హసన్‌అలీ, పసుపులేటి రమేష్, మాదాసు శ్రీను, రవి, నాగరాజు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, సీతారాంరెడ్డి, రామకృష్ణారెడ్డి, రఫీ, రాజారావు, సిద్ధు తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్న ఈవీఎంలు



ఏఎంసీ గోదాముల్లో ఈవీఎంలు, వీవీప్యాట్లను భద్రపరిచిన అధికారులు

హుజూర్‌నగర్ : సాధారణ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారులు నియోజకవర్గానికి ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను కేటాయించినట్లు హుజూర్‌నగర్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం క్లోజ్డ్ వాహనాల ద్వారా జిల్లా నుంచి వచ్చిన ఈవీఎంలు, వీవీప్యాట్‌లను పట్టణంలోని ఏఎంసీ గోదాముల్లో స్థానిక రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆర్‌ఓల సమక్షంలో మొదటి రాండమైజేషన్ జరిపించి నియోజకవర్గాలకు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను కేటాయించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, స్థానిక రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా విద్యుత్ సరఫరా

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురంలో గత కొద్ది రోజులుగా విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారింది. అధికారులు సమయపాలన లేకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారని పలువురు గ్రామస్తులు శనివారం తెలిపారు. సిబ్బంది కొరత కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయానికి కారణమని చెబుతున్నారు. గ్రామంలో పలు కాలనీలకు విద్యుత్ సరఫరా చేసే 15 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో విద్యుత్ లోఓల్టేజీతో ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో చేరుతా.. బీఆర్‌ఎస్‌ను ఓడిస్తా



కేఎల్‌ఎన్ ప్రసాద్‌తో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతిరెడ్డి

కోదాడ : బీఆర్‌ఎస్ పార్టీ బీసీలను పట్టించుకోవడం లేదని దీనికి నిరసనగా వెయ్యి మంది బీసీలతో కలిసి సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీని ఓడించడానికి పనిచేస్తానని గౌడ సంఘం నాయకుడు కేఎల్‌ఎన్ ప్రసాద్ అన్నారు. శనివారం కోదాడలో ఆయన నివాసానికి కాంగ్రెస్ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా తన అనుచరులు, గౌడ సంఘం ప్రతినిధులు ఉన్నారని, వారితో కలిసి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతానని ఆయన తెలిపారు.

సమన్వయంతో అభివృద్ధికి కృషిచేయాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బండ్ల ప్రశాంతి

చిలుకూరు : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మండల సమగ్రాభివృద్ధికి కృషిచేయాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతీకోటయ్య అన్నారు. శనివారం చిలుకూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో సక్రమంగా పనిచేయాలన్నారు. అనంతరం అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున సర్వసభ్య సమావేశంలో ఎలాంటి తీర్మానాలు చేయలేదు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, ఎంపీడీఓ ఈదయ్య, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



సమావేశంలో మాట్లాడుతున్న శీలం శ్రీను

మేళ్లచెరువు : గ్రామ పంచాయతీ కార్మికులను మోసం చేసిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పంచాయతీ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడారు. పంచాయతీ కార్మికులు 36 రోజులు సమ్మె చేస్తే ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. సమ్మె కాలంలో జీతాలు ఇవ్వలేదన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై సీఐటీయూ రాష్ట్ర వ్యాప్తంగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సైదులు, కిరణ్, సైదమ్మ, కుమారి, మాధవి, నరసయ్య, ఉమ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళకు చేయూత



ఆర్థికసాయం అంజేస్తున్న సీఐ జాకీర్ హుస్సేన్, ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద దినసరి కూలీ పి.కరుణకు ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయాన్ని హైదరాబాద్ సీఐ షేక్ జాకీర్ హుస్సేన్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సులువ శ్రీను, చందు కృష్ణ , శివకుమార్, శ్రీనివాసరెడ్డి, గోపి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ అందజేత

వాసవి, వనిత లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో పేద ఆర్యవైశ్య మహిళకు శనివారం కుట్టు మిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సుభాషిణి, మనీష, స్రవంతి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వెంకయ్య, లోకేశ్వరరావు, సుజాత, రామనరేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ



మఠంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

మఠంపల్లి : ఎన్నికల నేపథ్యంలో మండంలోని పోలింగ్ కేంద్రాలను శనివారం మండల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేసే (ఎంసీసీ) బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బృందం ఇన్‌చార్జ్, ఎంపీడీఓ జానకిరాములు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యంతో పాటు వికలాంగులు, వృద్ధులు ఓటు వేసేందుకు వీలుగా సిబ్బంది చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంపీఓ ఆంజనేయులు, ఏఎస్ఐ సైదులు కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నరసింహారావు, జేఏలు వెంకటయ్య, మట్టయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీలో వర్గపోరు

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీలో వర్గపోరు బయటపడింది. శనివారం అన్నారంలో బీఆర్‌ఎస్ పార్టీ బూత్‌స్థాయి కమిటీ సమావేశంలో నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్‌లు గ్రామంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్‌లోని ఒక వర్గం నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. మొదటి నుంచి పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యం ఇవ్వకుండా మధ్యలో వచ్చిన వారు ఎలా సమావేశాలు నిర్వహిస్తారని అన్నారు. గ్రామంలో బూత్‌స్థాయి సమావేశం నిర్వహించవద్దని వాదించారు. ఈ క్రమంలో కార్యకర్తలు ఘర్షణపడ్డారు. దీంతో బూత్‌స్థాయి సమావేశం నిర్వహించకుండానే వారు వెనుదిరిగారు. ఇదే తరహాలో మండలంలోని వివిధ గ్రామాల్లో సైతం బీఆర్‌ఎస్‌లో వర్గపోరు ఉంది.

పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిది : డీఎస్పీ



కోదాడరూరల్ : రక్తదాన శిబిరంలో పాల్గొన్న డీఎస్పీ ప్రకాష్, పోలీసులు, రక్తదాతలు



హుజూర్‌నగర్ : పోలీస్ అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పోలీసులు

కోదాడరూరల్ : పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిదని డీఎస్పీ ప్రకాష్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో కోదాడ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. డివిజన్ పరిధిలో జాతీయ రహదారులు ఉన్నాయని వాటిపై ప్రమాదాలు జరిగి సమయానికి రక్తం అందక అనేక మంది చనిపోతున్నారని, అలాంటి సమయంలో మీరేచ్చే రక్తం ప్రాణాన్ని కాపాడుతుందన్నారు. తమపై గౌరవంతో అనేక మంది యువత, ప్రజలు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని 120 యూనిట్ల రక్తం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. పోలీస్ అమరుల ఆశయాలకు అనుగుణంగా విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేద్దామని పోలీస్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సీఐ, ఎస్ఐతో పాటు సిబ్బంది, రక్తదాతలు ఉన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

హుజూర్‌నగర్ : పట్టణంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ర్యాలీ నిర్వహించి అనంతరం పోలీస్ అమరవీరుల స్థూపం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐలు లింగయ్య, పరమేష్, వెంకటరెడ్డి, జహంగీర్, బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పించారు. నేరేడుచర్ల ఎస్ఐ పచ్చిపాల పరమేష్, క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, బట్టు మధు, సీతారాంరెడ్డి, శ్రీరాంరెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌బాబు, సైదులు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

మునగాల : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ నుంచి గణపవరం క్రాస్‌రోడ్డు వరకు గ్రామ యువత, పోలీసు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసు అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. అనంతరం మునగాల సీఐ పి.వీరరాఘవులు, ఎస్ఐ లోకేష్, జర్నలిస్టు సీతారామ్, సామాజిక కార్యకర్త గంధం సైదులు, గ్రామ యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నేరేడుచర్ల : అమరవీరుల చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, పోలీసులు



మునగాల : పోలీస్ అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువత, పోలీసు సిబ్బంది

దుర్గామాత మండపాల వద్ద అన్నదానాలు



హుజూర్‌నగర్ : అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత



నడిగూడెంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



కోదారూరల్ : కాపుగల్లులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్

మఠంపల్లి : మండలకేంద్రంలోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారు, మండలంలోని పలు గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత శనివారం లలితాత్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు సూర్యనారాయణమూర్తి శాస్త్రి, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కాపుగల్లులో ప్రతిష్ఠించిన భవానీమాత విగ్రహం మండపం వద్ద శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం ప్రారంభించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నడిగూడెం : దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం మండల కేంద్రంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం మహా అన్నదానం చేశారు. నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్లలో విజయదుర్గ ఆలయం, శివాలయంలో కనకదుర్గదేవిని శనివారం లలితా త్రిపుర సుందరీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో కనకదుర్గమ్మను శనివారం బాలత్రిపుర సుందరీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీకనకదుర్గ అమ్మవారి దేవాలయం, వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత శనివారం బాలత్రిపుర సందరీదేవిగా పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా 17వ వార్డులో అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సైదిరెడ్డి సతీమణి రజిత కౌన్సిలర్ మంజులతో కలిసి ప్రారంభించారు. పూజారులు, భక్తులు పాల్గొన్నారు.



గరిడేపల్లిలో..



నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో..



నేరేడుచర్ల : శివాలయంలో..

వ్యాపారవేత్త మృతికి సంతాపం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన వ్యాపారవేత్త, సాయిభక్తుడు ఈగ కిషన్‌రావు (70) శనివారం మృతి చెందారు. పట్టణానికి చెందిన పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలిపారు.

26న బహిరంగ సభ

భానుపురి : సూర్యాపేట పట్టణ సమీపంలోని కుడకుడ మద్రసా బైతుల్ ఉలుమ్‌లో ఈ నెల 26న ఇస్లామిక్ బహిరంగ సభ (జల్సే సిరతుల్ నబీ స) నిర్వహించనున్నట్లు ప్రోగ్రాం కన్వీనర్ ఇమామ్ - ఖతిబ్ మస్జిద్ నూర్ హఫీజ్ ఖలీల్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభను జమియతుల్ ఉలేమా జిల్లా సెక్రటరీ మౌలానా అతహర్ సహబ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్య అతిథులుగా హజ్రత్ మౌలానా ఖారి అహ్మద్ ఫలాహి గుజరాత్, మౌలానా అర్షద్ ఖాస్మి హైదరాబాద్, ముఫ్తీ సిద్దిఖ్ అహ్మద్, మౌలానా అబ్దుల్ ఖాదర్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.